# చిటికెయ్యవే చినదానా.. చిందెయ్యవే తందానా..

**చిత్రం: రాధా కళ్యాణం (1981)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీత రచయిత: C నారాయణరెడ్డి**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

అతడు: పాలఘాట్ మాధవన్.. పాటంటే ధనాధన్..

మదరాసి మాధవన్.. మాటంటే ఝుణాఝుణ్..

నా.. ఛాన్సు దొరికితే కానా..

మ మ మ మ.. మహదేవన్!!

చిటికెయ్యవే చినదానా.. చిందెయ్యవే తందానా

చిటికెయ్యవే చినదానా.. చిందెయ్యవే తందానా

నీ చిటికెల చినుకుల చిత్తుగ తడిసి..

పూట కొక్క పాట కట్టి.. పాటతోనె కోట కట్టి.. కోటలోన నిన్ను పెట్టి..

చిటికెయ్యవే చినదానా.. చిందెయ్యవే తందానా!!

**చరణం 1:**

**అతడు**: పనిపమ రిమపనిపమ.. రిమపని పమ మపమరి రిమరిస రిపమప..
మెత్తగా పదమెత్తగా.. కుసుమించిన అందెల గుండెలు ఘల్లనగా!!

మపమరి.. సరిమపమరి.. నిస రిసమరి పమనిప మరిరిస సనినిసప..
ఆడగా.. నడుమాడగా.. జడ వంపు మరో మరుడెత్తిన విల్లనగా!!

సుస్వర భాస్వర సురుచిర లయఝరిగా.. సనిపమ రిసనిపని!!

హా.. చిటికెయ్యవే చినదానా.. చిందెయ్యవే తందానా!!

**చరణం 2:**

**ఆమె**: కొప్పులోని జాజిపూలు ఘుమఘుమలే మా సరిగమలన్నాయీ..
గుండెల్లోని పొంగులేమొ గుసగుసలే మా పల్లవులన్నాయి!!

కొప్పులోని జాజిపూలు ఘుమఘుమలే మా సరిగమలన్నాయీ..
గుండెల్లోని పొంగులేమొ గుసగుసలే మా పల్లవులన్నాయి!!

తకథిమి అంటు ఆడే అడుగులు తామే చరణాలన్నాయి..
ఎదలో తీయని కదలికలేమొ మృదంగ నాదాలన్నాయి..

ఓరి మాధవా.. ఆ..
ఓరి మాధవా.. నా అణువణువున కేరళ గీతాలున్నాయి..

కేరళ గీతాలున్నాయీ.. కేరళ గీతాలున్నాయి!!

**లలలాలల లలలాల.. లలలాలల లాలాల..**

**లలలాలల లలలాల.. ఉహుహుహూహు ఊహూహూహు..**